# దిగంబర కవిత్వం

1. 1965లో '6'గురు కవులు ప్రారంభించిన కవితా ధోరణి?

జ. దిగంబర కవిత

2. దిగంబర కవులు తమ కవితలను ఏ పేరుతో పిలిచారు?

జ. 'దిక్'లు

3. ఆధునిక తెలుగు కవిత్వానికి షాక్ ట్రీట్మెంట్ ఇచ్చింది?

జ. దిగంబర కవులు

4. దిగంబర కవుల అసలు పేర్లు?

జ. 'నిఖిలేశ్వర్' అసలు పేరు – యాదగిరి రెడ్డి

'జ్వాలాముఖి' అసలు పేరు – వీర రాఘవాచార్యులు

'నగ్నముని' అసలు పేరు – కేశవరావు

'చెరబండరాజు' అసలు పేరు – బద్దం భాస్కరరెడ్డి

'మహాస్వప్న' అసలు పేరు – కమ్మిశెట్టి వెంకటేశ్వరరావు

'భైరవయ్య' అసలు పేరు – మన్మోహన్ సహాయ్

5. దిగంబర కవుల మొదటి కవితా సంపుటి ఎప్పుడు వెలువడింది?

జ. 6-5-1965

6. హైదరాబాద్‌లో నాంపల్లి పాండు అనే రిక్షావాడు ఆవిష్కరించిన సంపుటి?

జ. మొదటి కవితా సంపుటి

7. దిగంబర కవులు రెండో సంపుటి ఎప్పుడు, ఎక్కడ, ఎవరు ఆవిష్కరించారు?

జ. 8-12-1966లో విజయవాడలో, 'జంగాల చిట్టి' అనే హోటల్ సర్వర్

8. దిగంబర కవుల మూడో సంపుటి ఎప్పుడు, ఎక్కడ, ఎవరు ఆవిష్కరించారు?

జ. 14-9-1968లో, విశాఖపట్నంలో, 'యశోద' అనే బిచ్చగత్తె

9. నిఖిలేశ్వర్ కవితా ఖండిక?

జ. ఆహ్వానిస్తున్నాను

10. 'ఆత్మయోని' అనే కవితను రాసింది?

జ. నిఖిలేశ్వర్

11. 'సూర్యస్నానం' అనే కవిత ఎవరిది?

జ. జ్వాలాముఖి

12. 'జైల్లో సముద్రం' అనే కవిత ఎవరిది?

జ. నగ్నముని

13. 'ఆకాశం వెక్కివెక్కి ఏడుస్తోంది' అనే కవిత ఎవరిది?

జ. చెరబండరాజు

14. 'జగద్గురువులొస్తున్నారు జాగ్రత్త' అనే కవిత రాసింది?

జ. చెరబండరాజు

15. 'నన్నెక్కనివ్వండి బోను' అనే కవిత రాసింది?

జ. చెరబండరాజు

16. 'బాపూ! మోసపోలేదు కదా నువ్వు' అన్నది?

జ. మహాస్వప్నం

17. 'మేం మనుషులం కాదు ఇంకేదో పేరుంది మాకు' అన్నది?

జ. మహాస్వప్నం

18. 'ఎముకల కేకలు' అనే కవితను రచించింది?

జ. భైరవయ్య

19. 'వందేమాతరం' అనే కవితను రచించింది?

జ. భైరవయ్య

20. 'చెరచబడ్డ గీతం' రాసింది?

జ. భైరవయ్య

SAKSHI

# విప్లవ కవిత్వం

1. శ్రీకాకుళం గిరిజనోద్యమానికి నాయకత్వం వహించింది?

జ. సుబ్బారావు పాణిగ్రాహి, ఆదిభట్ల కైలాసం, వెంకట్రావు సత్యం

2. 'తూర్పు జెండా' పాటను రాసింది?

జ. సుబ్బారావు పాణిగ్రాహి

3. 'అగ్ని కణాలు, అరుణ కిరణాలు' ఎవరి కవితా సంపుటాలు?

జ. సుబ్బారావు పాణిగ్రాహి

4. పెన్నూ గన్నూ పట్టిన ప్రజాకవి?

జ. సుబ్బారావు పాణిగ్రాహి

5. 'ఎరుపంటే కొందరికి భయం భయం పసిపిల్లలు వారి కంటే నయం నయం' అన్నది?

జ. సుబ్బారావు పాణిగ్రాహి

6. 'ఉద్యమ నెలబాలుడు' అనే కవితా సంపుటి ఎవరిది?

జ. శివసాగర్

7. 'నరుడో భాస్కరుడో' గీతం ఎవరిది?

జ. శివసాగర్

8. విప్లవ రచయితల సంఘం(విరసం) ఎప్పుడు ఏర్పడింది?

జ. 1970

9. విరసం వారి ప్రథమ కవితా సంపుటి?

జ. ఝుంఝు

10. విరసం వారి రెండో కవితా సంపుటి?

జ. మార్చ్

11. విరసం ఏర్పడ్డాక శ్రీశ్రీ రాసిన కవితా సంపుటి?

జ. మరోప్రస్థానం(1980)

12. 'తూర్పుగాలి' కవితా సంపుటి ఎవరిది?

జ. నగ్నముని

13. 'ప్రతి తల్లి ఓ సూర్యుణ్ని ప్రసవిస్తే చాలు' అన్న విప్లవ కవి?

జ. నగ్నముని

14. 'సిరిమల్లె చెట్టుకింద లచ్చుమమ్మో లచ్చుమమ్మా' అనే గీతమెవరిది?

జ. గద్దర్

15. 'ఏం పిల్లో ఎల్దమొస్తవా శ్రీకాకుళంలో సీమకొండకి' పాట ఎవరిది?

జ. వంగపండు ప్రసాదరావు

16. 'జీవనాడి' కవితా సంపుటి ఎవరిది?

జ. వరవరరావు

17. 'ఊరు మనదిరా, ఈ వాడ మనదిరా' అన్నపాట ఎవరిది?

జ. గూడ అంజయ్య

18. 'ఎన్నాళ్లీ కాపురాలు...ఏ చెరోగిరోపడి...'అన్న పాట ఎవరిది?

జ. నాజర్

19. 'అరణ్య నేత్రం' ఎవరి రచన?

జ. జయధీర్ తిరుమలరావు

20. 'ఊగరా ఊగరా ఉరికొయ్యనందుకొని ఊగరా' అన్న విప్లవ కవి?

జ. శ్రీశ్రీ

SAKSHI